1956

మే, 8

**మదన్ గోపాల్ బగ్లా**

**వర్సెస్**

**ది కమీషనర్ ఆఫ్ ఇన్ కమ్ టాక్స్, వెస్ట్ బెంగాల్**

**[యస్.ఆర్.దాస్, ప్రధాన న్యాయమూర్తి, భగవతి మరియు వెంకటరామ అయ్యర్ న్యాయమూర్తులు]**

ఆదాయపు పన్ను చట్టము – అనుమతించదగ్గ మినహాయింపులు – కలప వ్యాపారం – మూడవ వ్యక్తికి యివ్వబడిన జామీను – వసూలుకాని బాకీ – మూల ధన నష్టమా లేక వ్యాపార నష్టమా – s.10(2)(xi) యొక్క ఆదాయపు పన్ను చట్టము.

అప్పీలుదారుడు ఒక కలప వ్యాపారి , తనయొక్క మరియు మూడవ వ్యక్తి (M) యొక్క ఉమ్మడి జామీనుపై, బ్యాంక్ ఆఫ్ ఇండియా నుండి అప్పు పొందినాడు. " M" అదే రోజున తనయొక్క మరియు అప్పీలుదారునియొక్క ఉమ్మడి జామీనుపై ఇంపీరియల్ బ్యాంక్ నుండి అప్పు తీసుకున్నాడు. " M" ఆ అప్పును చెల్లించనందున, ఇంపీరియల్ బ్యాంక్, ఆ అప్పును అప్పీలుదారునినుండి రాబట్టుకొన్నది, ఈ వ్యవహారములో ఇంపీరియల్ బ్యాంక్ , కొంత మొత్తాన్ని లాభాల రూపేణా , రిసీవర్ దగ్గరనుండికూడా రాబట్టుకొని, మిగతా అప్పును రద్దుపరచింది. యిట్లు రద్దుపరుపబడిన మొత్తాన్ని, మదుపు చేయబడిన సంవత్సరమునందు, ఆదాయపు పన్నుయొక్క S.10, 1922 ప్రకారము , ఆమోదించదగ్గ మినహాయింపుగా చూపించింది. దీనికి ఆధారంగా , అది " M" తో అప్పీలెంటు కలప వ్యాపారాన్ని చేయుటకు హామీగ ఉన్నాడని , ఇట్టి రుణాలు పొందటము , ఉమ్మడి హామీగా ఉండి బ్యాంక్ నుండి అప్పుపొందుట, వ్యక్తిగత వ్యాపారానికై, వ్యాపారములలో సర్వ సాధారణమని తెలిపినాడు. కానీ కలప వ్యాపారం కొరకు , అప్పీలుదారు మరియు " M" ఉమ్మడి రుణాలు పొందడం సాధారణ ఆచారము , ఇటువంటి అలవాటు అప్పీలుదారుకు ఉందని నిర్ధారించడం లేదు.

అప్పీలుదారుతో పాటు , యితర వ్యక్తులకు హామీగా , వారి ప్రయోజనాల కోసం రుణాలు పొందడము, పరిశీలనలో ఉన్న ఋణంగా పరిగణించలేమని పేర్కొంది. ఒక వ్యక్తి ఇతరులకు హామీ యిచ్చే వ్యాపారాన్ని కొనసాగిస్తున్నాడు. అది ఏ సందర్భములో కొనసాగాలో , మరియు ఒకరి ప్రయోజనంకోసం తీసుకొన్న అప్పులు మరి ఒకరు చెల్లించవలసి ఉంటుందా. ఈ సందర్భములో జరిగిన నష్టము మూలధన నష్టము కానీ వ్యాపార నష్టముకానే కాదు మరియు ఇది s.10(2)(xi) ఆదాయపు పన్ను చట్టము ప్రకారము అనుమతించదగదు.

ఆదాయపు పన్ను కమీషనరు, మద్రాసు

వర్సెస్

S.A.S. రామస్వామి చెట్టియర్ (1946) 14 ITR236) (వర్గీకరించబడింది)

ఆదాయపు పన్ను కమీషనరు, మద్రాసు

వర్సెస్

S.R.సుబ్రమణ్య పిల్లై [(1950) 18 ITR 85) ఆమోదించబడింది

సివిల్ అప్పీలేట్ అధికార పరిధి సివిల్ అప్పీల్ నెం.6/1954

ఆదాయపు పన్ను సూచన నెం.1/1951 లో జారీ చేయబడిన కలకత్తా ఉన్నత న్యాయస్థానముయొక్క తేదీ 8-6-1951 తీర్పు మరియు ఉత్తర్వు పైన ఈ అప్పీలు చేయబడింది.

అప్పీలుదారు తరపున: R.J. కోలా మరియు P.K.ఘోష్

ప్రతివాది తరపున: G.N.జోషి, పోరస్.A.మెహతా మరియు R.H.ఢేబర్

న్యాయస్థానము యొక్క తీర్పు 8 మే, 1956 నాడు వెలువరించబడింది.

తీర్పు చెప్పినవారు భగవతి, న్యాయమూర్తి

ఇట్టి అప్పీలు సెక్షన్ 66- A(2) భారతీయ ఆదాయపన్ను చట్టం ప్రకారము , ఉన్నత న్యాయస్థానము ఆమోదించిన తీర్పును మరియు ఉత్తరువును , ఒక ధృవ పత్రముతో సమర్పింపబడిన అప్పీలు, సెక్షన్ 66(1) నిర్దేశించిన సూచనపై , కలకత్తా న్యాయ వ్యవస్థ , సూచించిన ప్రశ్నకు , ఉన్నత న్యాయస్థానం వ్యతిరేకంగా తీర్పునిచ్చింది. అప్పీలుదారు ఒక కలప వ్యాపారి. 5-2-1930 నాడు అప్పీలుదారు తనయొక్క మరియు మామ్ రాజ్ రామ్ భగత్ యొక్క ఉమ్మడి హామీపై బ్యాంక్ ఆఫ్ ఇండియా నుండి ఒక లక్ష రూపాయల అప్పు పొందినాడు. అదేరోజున మామ్ రాజ్ రామ్ భగత్ , తనయొక్క మరియు అప్పీలుదారుయొక్క ఉమ్మడి హామీపై ఇంపీరియల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా , బాంబె నుండి ఒక లక్ష రూపాయలు అప్పుగా పొందినాడు. అప్పీలుదారు తన అప్పును బ్యాంక్ ఆఫ్ ఇండియా కు తిరిగి చెల్లించినాడు. కానీ మామ్ రాజ్ రామ్ భగత్ మాత్రము తను ఇంపీరియల్ బ్యాంక్ నుండి పొందిన రుణాన్ని సద్వినియోగపరచుకోలేకపోయినాడు. ఈ మొత్తం లక్ష రూపాయలను ఇంపీరియల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అప్పీలుదారు నుండి వడ్డీ రూ.626/- తో సహా 24-3-1930 నాడు రాబట్టుకొనింది.

మామ్ రాజ్ రామ్ భగత్ వ్యాపారంలో విఫలమయినందువలన అతని ఆస్తులన్నియు 25-4-1930 నాడు రిసీవర్ చేతుల్లోకి పోయింది. అప్పీలుదారు మామ్ రాజ్ రామ్ భగత్ పేరుమీద లెడ్జర్ ఖాతాను తెరచి మొత్తం రూ.1 ,00,626/- పుస్తకంలో బాకీ చూపించినారు. అప్పీలుదారు రిసీవర్ నుండి రూ.31 ,446/- 30-10-1930 నాడు ; 25-4-1934 నాడు 9434/- ; రూ.4,716/- 17-5-1938 నాడు వెరసి మొత్తము రూ.45 ,596/- డివిడెండు రూపంలో , రిసీవర్ దగ్గర నుండి పొందినాడు. అయిననూ రూ.55 ,030/- చెల్లించకుండా మిగిలిపోయింది , అతను ఈ మొత్తాన్ని వసూలుకాని బాకీ క్రింద జమకట్టి మాఫీ చేసి 1941-42 మదింపు సంవత్సరములో, (1997 శ్రీరామనవమి లెక్కల సంవత్సరానికి) సెక్షన్ 10 ప్రకారము , అనుమతింపదగిన మినహాయింపు పొందినాడు.

ఆదాయపు పన్ను అధికారి అలా చూసిన మొత్తాన్ని మూలధననష్టంగా పేర్కొనుటకు అనుమతించలేదు. అలాగే అప్పీలేట్ అసెస్ మెంట్ కమీషనర్ కూడా దీనిని అనుమతించలేదు. యీ విధంగా అప్పీలెంట్ తరపున ఎసెస్ మెంట్ కమీషనరు ముందు వాదించబడినది.

అప్పీలేట్ కమీషనర్ ముందు వ్యాపారాన్ని నిర్వహించే వ్యక్తులు బ్యాంకులనుండి ఉమ్మడి జామీనుపై అప్పులను పొందడం బొంబాయిలో సాధారణమైన ఆచారమని; ఉమ్మడి భద్రతపై రుణాలు పొందే పద్ధతిని బ్యాంకులు ఆమోదిస్తాయని ; మరియు ఉమ్మడి భద్రతపై అప్పులు తీసుకున్నట్లయితే , బ్యాంకులు తక్కువ వడ్డీ వసూలు చేయడంవలన , వ్యాపారులకు ప్రయోజనం కలుగుతుందని మనవి చేసినారు అంతే కాకుండా అప్పీలుదారు ఉమ్మడి భద్రతపై తరచుగా డబ్బులు తీసుకొనేవాడని , మరియు ఉమ్మడిగా వ్రాయబడిన కొన్ని పాత ప్రామిసరి నోట్లకు అప్పీలేట్ ఎసెస్మెంట్ కమీషనరు ముందు సమర్పించినటుల పేర్కొనబడినది.

ఈ సందర్భములో ఆదాయపు పన్ను కమీషనరు , మద్రాసు వర్సెస్ S.A.S. రామస్వామి చెట్టియర్ గారి దావాయందు వచ్చిన తీర్పు గురించికూడా ప్రస్తావించబడింది. ఈ కేసునందు ఈ విధంగా తెలిపినారు. నట్టుకోట చెట్టియార్ లు తమ వ్యాపారమునందు , ఒకరికోసం యింకొకరు బ్యాంకులనుండి అప్పు తీసుకొనడానికి జామీనులుగా ఉండము ఆచారము మరియు చెట్టియార్ సంస్థలు అధిక వడ్డీకి వ్యాపారం చేయడం ద్వారా జరిగిన నష్టాన్ని అనుమతించదగిన మినహాయింపుగా అనుమతించాలని పేర్కొన్నారు.

అయితే అప్పేలెట్ అసెస్ మెంట్ కమీషనరు , ఈ తీర్పుకు సంబందించిన వాస్తవాలను విశదీకరించి, అప్పీలుదారు, తన కలప వ్యాపార ఆర్ధిక సహాయం కోసం , మామ్ రాజ్ రామ్ భగత్ కు

పూచీకత్తుగా నిలిచినప్పటికీ , అది మరొకరు అప్పుగా తీసుకొన్న మొత్తానికి కలిపి వేయబడిందని , అప్పుగా తీసుకున్న మొత్తం మూలధన స్వభావం , మరియు మామ్ రాజ్ రామ్ భగత్ అప్పు చెల్లించడములో విఫలమైనందున అప్పీలుదారుకు కలిగిన నష్టం మూలధన నష్టమే.

ఆదాయపు పన్ను అప్పీలేట్ ట్రిబ్యునల్ లో , అప్పీలుదారు , తన అప్పీలునందు అటువంటి ఆచారం ఉందో లేదో , అనే విషయమునందు , అప్పీలేట్ కమీషనరు , తన ఆర్డరు లో ఎటువంటి అభిప్రాయాన్ని వ్యక్తం చేయలేదని , లేదా అప్పీలుదారుని , ఈ ఆచారాన్ని నిరూపించమని అతను కోరలేదని అప్పీలేట్ ట్రిబ్యునల్ అభిప్రాయపడింది. ఈ పరిస్థితులలో , డిపార్ట్ మెంట్ ఈ ఆచారాన్ని అంగీకరించింది.

కమీషనర్ ఆఫ్ ఇన్ కమ్ టాక్స్ , మద్రాస్ వర్సెస్ SAS రామస్వామి చెట్టియార్ [1946] 14 I.T.R. 236 తీసుకొన్న నిర్ణయాన్ని అనుసరించి అప్పీలేట్ అసిస్టెంట్ కమీషనరు నుండి భిన్నంగా , ఈ రకమైన రుణాలు తీసుకోవడం ద్వారా ఆర్థిక సహాయం పొందిన వడ్డీ వ్యాపారం మరియు కలప వ్యాపారము మధ్యన ట్రిబ్యునల్ ఎటువంటి వ్యత్యాసాన్ని చూపలేదు. హామీని నిలబెట్టుకోవడం ద్వారా జరిగిన నష్టము అనుమతించదగిన నష్టమని అప్పీలుదారు వాదనను సమర్థించింది.

ప్రతివాది యొక్క ఉదాహరణలో ట్రిబ్యునల్ చట్టములోని సెక్షన్ 66(1) ప్రకారము హై కోర్టు ముందు ఈ క్రింది ప్రశ్నను సూచించింది.

"వాస్తవాల ఆధారంగా ఆదాయపు పన్ను చట్టం సెక్షన్ 10(2)( xi) ప్రకారము రూ.55,030/- మొత్తము వసూలు చేయలేని రుణము క్రింద పరిగణించగలమా అని సూచించింది" ఈ సూచనను హైకోర్టు విచారించింది మరియు , మరియొక కేసుయొక్క వాస్తవాలు మరియు డబ్బుయొక్క వినియోగముపై ట్రిబ్యునల్ తప్పురీతిలో విచారణ కొనసాగించిందని పేర్కొంది. హై కోర్టు ఇంపీరియల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నుండి మామ్ రాజ్ రామ్ భగత్ మరియు అప్పీలుదారు యొక్క ఉమ్మడి భద్రత పైన పొందిన అప్పును , అప్పీలుదారు తన వ్యాపారానికి ఉపయోగించనందున అట్టి నష్టాన్ని అప్పీలుదారుయొక్క వ్యాపారములో అనుమతించదగ్గ నష్టంగా భావించే ప్రశ్న లేదని పేర్కొంది. సెక్షన్ 10(2)(xi) ప్రకారము అప్పీలుదారు యొక్క వ్యాపారము ట్రేడింగ్ మాత్రమే కాబట్టి, చట్టం దృష్టి ప్రకారము కూడా ట్రిబ్యునల్ పొరపాటు చేసిందని హైకోర్టు పేర్కొంది , లేదా అప్పీలు దారు యొక్క వ్యాపారంలో ఇది నష్టంగా చూపించవచ్చు మరియు క్లెయిము చేయబడిన అప్పును అప్పీలుదారుయొక్క వ్యాపారానికి సంభందించినదికాదు , ఇది కలప వ్యాపారం మరియు అతను వేరెవరికి పూచీకత్తుగా ఉండే వ్యక్తికాదు, కాబట్టి, అప్పీలుదారు యొక్క నష్టమని మూలధన నష్టమే కానీ

వ్యాపార నష్టముకాదు. ట్రిబ్యునల్ ఆధారపడిన తీర్పునుగురించి హై కోర్టు , కమీషనర్ ఆఫ్ ఇన్ కమ్ టాక్స్, మద్రాసు V.S.R. సుబ్రహ్మణ్య పిల్లై [1950] 18 I.T.R. 85 ని ఉదహరించింది. ఈ మునుపటి నిర్ణయాన్ని దానియొక్క విచిత్రమైన వాస్తవాలకు పరిమితం చేసి చదవాలని పేర్కొంది. ఇది నట్టు కొట్టై చెట్టియార్ ల వడ్డీ వ్యాపారానికి తప్ప యితర వ్యాపారాలకు వర్తించదు. అందువలన హైకోర్టు తనకు సూచన చేసిన ప్రశ్నకు ప్రతికూలంగా సమాధానమిచ్చింది. అందువలన ఈ అప్పీలు.

ఈ విజ్ఞప్తియందు మా నిర్ణయానికి నివేదించబడిన ఏకైక ప్రశ్న ఏమంటే , ఈ లావాదేవీలయందు అప్పీలుదారుకు జరిగిన రూ.55 ,030/– మూలధన నష్టమా , వ్యాపార ధన నష్టమా లేక రాబట్టలేని నష్టమా అనునది అప్పీలుదారుకు తన కలప వ్యాపారమునందు జరిగినది. బొంబాయిలోని ఇంపీరియల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నుండి అప్పీలుదారు మరియు మామ్ రాజ్ రామ్ భగత్ ఉమ్మడి భద్రతపై అప్పుగా తీసుకొన్న సొమ్ములో కొంత భాగం అప్పీలుదారుయొక్క కలప వ్యాపారానికి ఆర్ధిక సహాయంగా వెళ్లలేదని స్పష్టమవుతున్నది. అయితే ఈ అప్పుగా తీసుకున్న ధనమంతా మామ్ రాజ్ రామ్ భగత్ తన స్వంత వ్యాపారానికి వినియోగించాడు. అప్పీలుదారు యొక్క కలప వ్యాపారానికి ఈ డబ్బు అక్కరలేదు. మరియు మామ్ రాజ్ రామ్ భగత్ చెల్లించాల్సిన రుణం చెల్లించలేదు. దీని సంబంధించి అప్పీల్దారు మామ్ రాజ్ రామ్ భగత్ పేరుమీద ఒక ఖాతా తెరచినాడు. అప్పీలుదారు తన కలప వ్యాపారానికై ఏదైనా డబ్బు అప్పుగా తీసుకున్నట్లయితే , అది ఖచ్చితంగా మూలధనమే, మరియు అట్టి వ్యాపారములో తాను ఏదైనా నష్టము పొందినట్లయితే అది మూల ధన నష్టమే అవుతుంది. బొంబాయిలో వ్యాపారస్తులు , తాము ఒకరికి మరొకరు బాధ్యత వహిస్తూ బ్యాంకులనుండి అప్పును పొందే ఆచారం ఉందని చెప్తూ , కలప వ్యాపారంలో పొందిన నష్టాన్ని వ్యాపార నష్టము లేదా కలప వ్యాపారములో రాబట్టలేని అప్పుగా చూపించవచ్చునో చెప్పినారు. యీ సందర్భంలో యీ విధంగా చెప్పడం జరిగినది. ఒకవేళ “A” తన వ్యాపారానికి డబ్బు అవసరమయినట్లయితే, అతను “B” ని పూచీదారుడిగా ఉండమని కోరుతాడని, మరియు తను కూడా “B” కి పూచీదారుడిగా ఉంటానని , చెప్పి “ B” కూడా బ్యాంకునుండి అప్పును పొందుతాడు. ఈ విధంగా “B”, “A” కు పూచీదారుడుగ ఉన్నాడు , ప్రతిఫలంగా తిరిగి “ A”, “B” కి పూచీదారుడుగా ఉన్నాడు, కాబట్టి “ B” అప్పుగా పొందిన దబ్బు “ A” కు ఉపయోగపడనప్పటికీ , “ A”, “ B” కు , తన(A) యొక్క ఆర్ధిక అవసరానికి “ B” కి పూచీగా వున్నాడు. ఈవిధంగా “ A”, “ B” కి పూచీగ ఉండటము, “ B” అప్పు పొందటానికి కూడా “ A” యొక్క వ్యాపారములో భాగమే , కాబట్టి “ A” వ్యాపారంలో సంభవించే అన్నీ సంఘటనలు , నష్టాలు , వ్యాపార నష్టంగా పరిగణించవచ్చు.

ఈవిధంగా, "A" మామ్ రాజ్ రామ్ భగత్ కు పూచీగా  ఉండుటకు, రామ్ భగత్ ఇంపీరియల్ బ్యాంక్ లో రుణము పొందటములో, అప్పీలుదారు పొందిన నష్టాన్ని వ్యాపార నష్టంగా లేదా తిరిగి రాబట్టలేని అప్పుగా, అప్పీలుదారు యొక్క కలప వ్యాపారంలో చూపించవచ్చని నివేదించినారు.

అందువలన , డిపార్ట్ మెంట్ ప్రస్తావించిన ఆచారముయొక్క పరిధిని ఆమోదించడములో ఎంతవరకు ఖచ్చితమైనదని నిర్ణయించటము అవశ్యకమైనది. ఈ అన్వేషణ కేవలం వాస్తవ ప్రకటనను నమోదు చేస్తుంది. అప్పీలేట్ అసిస్టెంట్ కమీషనరు ముందు , బొంబాయినందు వ్యాపారస్తులు అప్పును ఉమ్మడి భద్రతపై బ్యాంకులనుండి తీసుకుంటారని , దీనివలన వారికి సులభంగా అధిక సహాయం చేకూరుతుందని, మరియు దీనివలన వారికి బ్యాంకులు తక్కువ వడ్డీకి రుణాలు ఇస్తాయని తెలిపినరు. ఒక వ్యాపారస్తుడు తనంత తానుగా బ్యాంకునుండి అప్పు పొందవచ్చు , కానీ దీనివలన బ్యాంకుకు ఎక్కువ వడ్డీ చెల్లించాల్సి ఉంటుంది. కానీ తను బ్యాంకుకు , బ్యాంకు ఆమోదించిన వేరొక వ్యాపారి పూచీ యిచ్చినట్లయితే తక్కువ వడ్డీకి రుణము పొందవచ్చును. కానీ దీని అర్థం ఒకరికి, ఒకరు అప్పుకు పూచీకత్తుగా ఉండాలి అన్న ఆచారం కాదు.

" A" ఈ లక్ష్యాన్ని సాధించటానికి " B", " C" లేదా " D" ని తనతో జామీనుగా చేరాలనుకుంటే, అతను తప్పనిసరిగా చేరాలని అవసరం లేదు. అతను తన స్వంతంగా " B", "C", లేదా " D" యొక్క అప్పులో , జమానతుదారునిగా చేరినాడు. " B", " C", " D" వారి సంబంధిత వ్యాపారాలకు ఆర్థిక వ్యవహారం కోసం బ్యాంకులనుండి వారి మనుషులతో సేకరించినారు. ఆ కారణం స్థాపించబడనంతవరకు, మమ్ రాజ్ భగత్ జామీనుదారునిగా చేరిన లావాదేవీలు చేయడానికి , అప్పీలుదారునిద్వారా ఆధారపడాలని కోరిన ఆచారాన్ని స్థాపించడానికి , " A, " B", " C" లేక " D" యొక్క పూచీకత్తు మాత్రమే సరిపోదు. ఇంపీరియల్ బ్యాంక్ ఆఫ్ ఇండియానుండి మమ రాజ్ రాంభగత్ పొందిన రుణం , తన స్వంత కలప వ్యాపారాన్ని కొనసాగించే క్రమములో ఒక లావాదేవీ మరియు లావాదేవిలో నష్టాన్ని , అప్పీలుదారు తనయొక్క కలప వ్యాపారంలో నష్టం లేదా వసూలు కానీ అప్పుగా మార్చడం రుజువు కాదు. అప్పీలేట్ ఆసిస్టెంట్ కమీషనర్ ముందు , అప్పీలుదారు సమర్పించిన పాత ప్రామిసరీ నోట్లు , అప్పీలుదారు మరియు ఇతరులు వ్రాసి ఇచ్చిన ప్రామిసరీ నోట్లు అప్పీలుదారుయొక్క కేసును తగినంత ముందుకు తీసుకుపోలేదు మరియు అప్పీలుదారు ప్రతిపాదించిన ఆచారాన్ని రుజువు చేయటానికి అడ్డగించాయని పేర్కొంది. సందేహాస్పదమైన లావాదేవీలు సాధ్యం కాదు. అందుకనే అప్పీలుదారు తను కలప వ్యాపారం చేస్తున్నపుడు లేదా వ్యాపారం కొనసాగించడంలో ప్రవేశించిన వ్యక్తిగా పరిగణింపబడతాడు. అతనియొక్క

వ్యాపారంకొరకు ఆర్ధిక సహాయం పొందడం అనేది ఆ సమయంలో ముఖ్యమైన ప్రక్రియ అవుతుంది. అదే విషయాన్ని అతను మమ్ రాజ్ రామ్ భగత్ సహకరించినందుకు పూచీకత్తుగా చేరడం అనే లావాదేవిని అంచనా వేయలేము. ఒక లక్ష రూపాయలు మమ్ రాజ్ రామ్ భగత్ ఇంపీరియల్ బ్యాంక్ నుండి రుణముగా పొందటము, అప్పీలుదారు యొక్క కలప వ్యాపారానికి అని చెప్పలేము.

అప్పీలుదారు యొక్క న్యాయవాది , అప్పీలేట్ కమీషనరునుండి ఒక “అప్పీలుదారు కలప వ్యాపారము యొక్క ఆర్ధిక సహాయము కొరకు , మమ్ రాజ్ రామ్ భగత్ కు హామీ ఇచ్చారు అని గుర్తించడముపై” ప్రత్యేకమైన దృష్టి పెట్టినాడు. ఈ నిర్ణయం కేవలం వాస్తవంయొక్క ప్రకటనను నమోదు చేస్తుంది, కానీ అప్పీలుదారు ఆధారపడాలని కోరుకునే ఆచారాన్ని నిరూపించేవరకు వెళ్ళదు. అప్పీలేట్ ఆసిస్టెంట్ కమీషనరు ముందు అప్పీలుదారు సమర్పించిన పాత ప్రామిసరీ నోట్లు కేవలం అతని స్వంత లావాదేవీలకు సంబంధించినవి మాత్రమే. అక్కడ అతను ఇతరులతో జామీనుదారుగా చేరినాడు మరియు యితరుల రుణాల విషయంలో , అతను అదే విధంగా సహకరించినాడని నిరూపించబడలేదు. వారివంతుగా అతను బ్యాంకులకు సహకరించాడు. అప్పీలుదారు , మామ్ రాజ్ రాం భగత్ కలప లావాదేవీలలో చేరినది. ఇక్కడ గల ఏకైక సంబంధం యిట్టి ఏకైక సంబంధం , అట్టి ఆచారంపై ఆధారపడటాన్ని, స్థాపించబడటానికి సరిపోదు మరియు “చట్టసమ్మతమైన ఆచారం” అని పిలువబడే పరిధిని మించి వ్యక్తీకరించడానికి మాకు ఎటువంటి కారణం కనిపించుటలేదు. ఈ ఆర్డరు అప్పీలేట్ అసిస్టెంట్ కమీషనర్ పేర్కొనబడిన వాస్తవాల ఆధారంగా జారీ చేయబడింది.

కమీషనర్ ఆఫ్ ఇన్ కమ్ ట్యాక్స్ వర్సెస్ S.A.S.రామస్వామి చెట్టియార్ కేసునందు నిరూపించబడిన ఆచారం ఏమంటే , చెట్టియార్ లు అధిక వడ్డీ రేటుకు అప్పులు ఇచ్చే ఉద్దేశంతో , బ్యాంకులనుండి అప్పు తీసుకొన్నపుడు ఒకరికి ఒకరు జామీనుగా నిలుస్తారు మరియు చెట్టియార్ లు వడ్డీ వ్యాపారము చేయుటలో యిది ముఖ్యమైన అంశం/ఆచారం. ఈవిధంగా అప్పును పొందాలంటే, చెట్టియార్ లు ఉమ్మడి జామీనుపై రుణం తీసుకుంటే తప్ప వారు ఈ వ్యాపారం చేయలేరు. ఆ విధంగా ఒకటి తర్వాత ఇంకొకటి జామీను ఆశ్రయించకపోతే, నటుకోటై చెట్టియార్ లు తమ డబ్బును అప్పుగా యిచ్చే వ్యాపారాన్ని కొనసాగించుటకు పెట్టుబడిగా డబ్బును ఎప్పటికీ సేకరించలేరు. తీర్పుయొక్క 238 పేజీలోని, ఈ క్రింది విషయం, ఈ కేసుకు సంబంధించినంతవరకు చాలా వ్యతిరేకమైనది.

“తాము బ్యాంకునుండి తక్కువ వడ్డీకి తీసుకున్న రుణాలను , ఇతరులకు అధిక వడ్డీకి అప్పుగా యివ్వడం వారి ఆచారము , బ్యాంకులు అటువంటి ఓవర్ డ్రాఫ్టులకు , ఇతర చెట్టియార్ లచే హామీ ఇవ్వవలసి ఉంటుంది. ఈ అప్పులలో చెట్టియార్ లు ఒకరికి ఒకరు హామీలుగా ఉంటారు. ఒకవేళ ఒక

చెట్టియార్ ఈ విధంగా మరొక చెట్టియార్ కు వ్యాపారానికి వీలు కల్పించడానికి నిరాకరించినట్లయితే, అతను తన స్వంత అవసరమైన అప్పులకు వేరొక హామీదారుడిని పొందలేడు. ఈ కేసులో మదింపుదారు, ఇతర చెట్టియార్ ల హామీపై అప్పును తీసుకొన్నాడు మరియు తను యితర చెట్టియార్ లకు హామీగా నిలిచినారు."

ఈవిధంగా వడ్డీ వ్యాపారంలో , పరస్పరం ఆవశ్యకమైన అంశాలు ఉంటాయి అని ఆయా సందర్భా లలో రుజువు చేయబడిన ఆచారంయొక్క అంశాలుగా బలపడుతాయి.

మద్రాసు ఉన్నత న్యాయస్థానము న్యాయమూర్తులు "మద్రాసు ఆదాయపు పన్ను కమీషనర్ వర్సెస్ S.R.సుబ్రహ్మణ్య పిల్లే కేసులో దాన్ని ప్రత్యేకంగ విశ్లేషించి , విశదీకరించినారు. ఇక్కడ ఆ నిర్ణయం, ఆ కేసుయొక్క ప్రత్యేకమైన (స్వంత) వాస్తవాలకు పరిమితం చేయబడాలని భావించినారు. నటుకోట్టై చెటియర్ కేస్ , మనీ లాండరింగ్ వ్యాపారానికి కాకుండా, మిగతా వ్యాపారాలకు వర్తించదు.

పైన చూపబడిన సుబ్రమణ్యం పిల్లై కేసులో , మదుపుదారు ఒక పుస్తకాల వ్యాపారి. అతను "L" తో కలిసి ఉమ్మడిగా రూ.16 ,200/– అప్పు చేసినాడు ; అందులో నుండి మదుపుదారు తన వ్యాపార అవసరాలకు రూ.10 ,450/– ఉపయోగించుకోగా , మిగతా సొమ్ము " L" ఉపయోగించుకున్నాడు. ఈవిధంగా ఈ అప్పు రుణగ్రహీతల యిద్దరి వ్యాపారానికి మరియు యిద్దరి వ్యక్తుల ఉమ్మడి భద్రతకు అవసరమయింది; మరియు అప్పు యిచ్చినవారు బలవంతపెట్టుటవలన , ఇద్దరుకూడా అప్పుకు జామీనుగా ఉండవలసివచ్చింది. " L" తన వ్యాపారమందు విఫలమయినందువలన , మదుపుదారు (assesee), అప్పు యిచ్చినవారికి , ఉమ్మడిగా అప్పు చేసిన మొత్తాన్ని చెల్లించవలసి వచ్చింది. మదుపుదారు తాను అప్పును " L"నుండి రాబట్టుకునే విఫల ప్రయత్నంలో రూ.658/– ఖర్చు చేయాల్సి వచ్చింది. ఇట్లు మదుపుదారు రూ.658/– మరియు మొత్తం రూ.5049/– , ఉమ్మడి రుణంలో " L" యొక్క వాటా కూడా మొత్తంగా చెల్లించవలసి వచ్చింది. మదుపుదారు ఈవిధంగా తాను " L" వాటాక్రింద చెల్లించిన రూ.658/– మరియు రూ.5 ,049/– ఆదాయపు పన్ను మదింపులో, వచ్చిన లాభాలలో చూపించాల్సివచ్చింది. కానీ మదింపుదారు , ఆదాయపు పన్ను మదింపులు, వ్యాపార లాభాలలో సెక్షన్ 10(2)( xi) లేక సెక్షన్ 10(2)( xv) వ్యాపార నష్టం క్రింద ఈ మొత్తంలో తీసివేయడానికి అర్హుడు కాదని నిరూపించబడింది. ఈ కేసు , ప్రస్తుత కేసుకు సరియైన సారూప్యత అందిస్తుది మరియు అప్పీలుదారుయొక్క దావాకు సరియైన ముగింపును సూచి స్తుంది.

ఈ అప్పీల్ లో ప్రధాన న్యాయమూర్తియొక్క , తీర్పులోని ఈ క్రింది సంక్షిప్త మా యొక్క అభిప్రాయ ప్రకారం, ఈ సందర్భానికి, సరియైన తుది వెలుగునిస్తుంది.

“కాబట్టి తీసుకున్న అప్పు తప్పనిసరిగా వ్యాపారానికి , వ్యాపార ఋణంగా పిలువబడేది అయివుండాలి, మరియు లాభాలు గుణించబడాలి. ఆ పరీక్ష ద్వారా నిర్ణయించినపుడు , ప్రస్తుత దావాలో ఆ అప్పును , ఎలా చూపవచ్చునో , చెప్పడం కష్టం. ఈ అప్పు మదింపుదారుని వ్యాపారానికి సంబంధించినదిగా ఉండాలి. మదింపుదారు, ఇతర వ్యాపారులకే జామీనుగా , వ్యాపారం చేయువాడు కారాదు. అలాగే డబ్బు అప్పుగా యిచ్చే వాడు కూడా కారాదు. ఈ దావాలో మదింపుదారు ఒక కలప వ్యాపారిగా వ్యాపారం చేస్తున్నట్లు చెప్పబడింది. అప్పేలెట్ అసిస్టెంట్ కమీషనరు ముందు , మధుపరి అప్పుడప్పుడు, తన మరియు మరికొందరి ఉమ్మడి భద్రతపై అప్పు చేసి, ఆర్థిక సహాయం పొందినట్లుగా ఆధారాలు ఉన్నాయి. మదింపుదారు తన వంతుగా , వారి మరియు తనయొక్క ఉపయోగంకోసం , అప్పు పొందుటకొరకు , వారితో పాటు మరికొందరికి పూచీదారుగా ఉండటం అలవాటు చేసుకున్నాడు. అందువలన మరొక ప్రయోజనంకోసం , మదింపుదారునికి మూల ధన నష్టం కానీ వ్యాపార నష్టం కానీ కాలేదు.

దీనంతటికి ఫలితంగా , ఈ దావా విఫలమయి , ఖర్చులతో కొట్టివేయబడింది. చివరికి ఫలితం ఈ దావా ఖర్చులతో కొట్టివేయబడింది.